




నాడు అశోక్.. నేడు రామ్మోహన్

- పౌర విమానయాన శాఖ మంత్రిగా అవకాశం
- భోగాపురం విమానాశ్రయానికి మంచి రోజులు
- వేగంగా పూర్తి చేసే చాన్స్





(విజయనగరం-ఆంధ్రజ్యోతి)

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి మంచి రోజులు వస్తున్నాయి. మన ప్రాంతానికి చెందిన వ్యక్తికే మరోసారి కేంద్రమంత్రి పదవి వచ్చింది. శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారు. సోమవారం సాయంత్రం ప్రధాని మోదీ అధ్యక్షతన ఢిల్లీలో జరిగిన సమావేశంలో ఆయనకు పౌర విమానయాన శాఖ మంత్రిత్వ శాఖను కేటాయించారు. గతంలో 2014లో మోదీ మంత్రివర్గంలోనే విజయనగరం ఎంపీ పూసపాటి అశోక్‌గజపతిరాజు కూడా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా పనిచేశారు. ఆ సమయంలోనే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని మంజూరు చేశారు. ఇది ప్రస్తుతం నిర్మాణ దశలో ఉంది. ఎయిర్‌పోర్టు పనులు మరింత వేగవంతం చేసేందుకు తాజా పరిణామం దోహద పడనుంది. త్వరలోనే నిర్మాణం పూర్తి చేసుకుని అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. పునరావాసం, పునర్నిర్మాణం వేగవంతం కానుంది.

ఇదిలా ఉండగా బొబ్బిలి నియోజకవర్గ పరిధిలోని బాడంగి మండలంలో రెండో ప్రపంచ యుద్ధం సమయంలో రక్షణ శాఖ విమానాశ్రయాన్ని ఏర్పాటు చేసింది. యుద్ధ విమానాలు వచ్చేవి. తరువాత దీనిని విడిచి పెట్టారు. ఆ భూములు వృథాగా పడి ఉన్నాయి. అప్పట్లో నిర్మించిన రన్‌వేలు ఇప్పటికీ ఉన్నాయి. కొంత ప్రాంతం దురాక్రమణకు గురవుతోంది. రామ్మోహన్‌నాయుడు బాధ్యతలు చేపడుతున్న కారణంగా రక్షణ శాఖ మంత్రితో చర్చించి బాడంగిలో రక్షణ విమానాశ్రయాన్ని మళ్లీ పునఃప్రారంభించేలా చర్యలు చేపట్టాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. ఏదేమైనా 2014లో ఈ ప్రాంతానికి వరించిన పౌర విమానయాన శాఖే రామ్మోహన్‌నాయుడునూ వరించడం విశేషం.



విమానాశ్రయ ప్రతిపాదిత ప్రాంతం



వెండి కొండల్లా.. సంద్రంలో అలల్లా..

ఆకాశం అబ్బురపరిచింది. మండుటెండలో కూడా కనులవిందు చేసింది. ప్రకృతిని మరోలా భ్రమింప జేసింది. విజయనగరం కోట వద్ద సోమవారం మధ్యాహ్నం ఓ వైపు ఎండ తీవ్రంగా కాయగా మరోవైపు నింగి వైపు చూసిన వారికి వెండి మబ్బులు వెండి కొండల్లా కనిపించాయి. కాసేపటికి అవే మబ్బులు చిన్నచిన్నగా చీలిపోయి సంద్రంలో అలల్లా కంట పడ్డాయి.

విజయనగరం(ఆంధ్రజ్యోతి)

తొలి నిర్ణయాలు వాటిపైనే!

వచ్చే ఐదేళ్ల పాలన ఎలా ఉండబోతోంది.. ఏఏ అంశాలకు చంద్రబాబు ప్రాధాన్యం ఇస్తారు.. వేటిపై తొలి సంతకాలు చేస్తారు.. సూపర్ సిక్స్ పథకాలు వెంటనే అమల్లోకి వస్తాయా.. మంత్రి పదవులు అందుకునేదెవరు.. జిల్లాలో ఎవరు మంత్రి వుతారు.. ఇలా అనేక అంశాలపై జిల్లా ప్రజలు ఉత్కంఠగా చర్చించుకుంటున్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు బుధవారం ప్రమాణస్వీకారం చేయనున్న నేపథ్యంలో ఈ ప్రశ్నలన్నింటికీ ఆ రోజు జవాబు దొరికే అవకాశం కనిపిస్తోంది. ప్రధానంగా మెజా డీఎస్సీ, మద్యం పాలసీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్, ఇసుక విధానంపై ఓ స్పష్టత రావొచ్చు.

- చంద్రబాబు ప్రమాణ స్వీకారంపై అందరి దృష్టి
- కూటమి పాలన ఏ విధంగా ఉంటుందో ఆవిష్కరించే అవకాశం
- ప్రాధాన్య అంశాలపై చర్చలు
- కొత్త మద్యం పాలసీ ప్రకటించవచ్చు
- ఆంధ్రప్రదేశ్ కొత్త ముఖ్యమంత్రిగా చంద్రబాబు రేపు ప్రమాణ స్వీకారం
- భారీగా తరలివెళ్లనున్న మూడు పార్టీల జిల్లా శ్రేణులు

(విజయనగరం-ఆంధ్రజ్యోతి)

ముఖ్యమంత్రిగా టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు బుధవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. గన్నవరం ఎయిర్‌పోర్టు సమీపంలోని కేసరపల్లి వద్ద వేదిక నిర్మాణం చురుగ్గా జరుగుతోంది. ఆ కార్యక్రమానికి జిల్లా నుంచి ఎమ్మెల్యేలతో పాటు కీలక నాయకులంతా తరలివెళ్లేందుకు సమాయత్తమవుతున్నారు. కొత్త పాలన వైపు చాలా మంది ఆసక్తిగా చూస్తున్నారు. రాష్ట్రంలో ఓ ప్రాంతీయ పార్టీ కూటమిగా ఏర్పడి అధికారంలోకి వస్తున్న కారణంగా మంత్రి పదవులు ఎవరిని వరించబోతున్నా యనేది అందరినీ ఆలోచింపజేస్తోంది. మరో వైపు చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే గత ప్రభుత్వ తప్పుడు నిర్ణయాల రద్దు పద్దులపై మొదటి సంతకాలు చేయనున్నట్లు ప్రచారం సాగుతోంది.

2024 ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజాగళం పేరుతో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు విస్తృతంగా ప్రచారం చేశారు. వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేస్తానని ప్రకటించారు. అలాగే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామన్నారు. వీటిపైనే తొలి సంతకాలు ఉండొచ్చుననేది పరిశీలకుల అంచనా. వైసీపీ తీసుకొచ్చిన భూ చట్టాన్ని చంద్రబాబు తీవ్రంగా విమర్శించారు. రైతులను, భూ యజమానులను మోసం చేసేందుకు యాక్టు తెచ్చారని, పూర్వీకుల నుంచి తమకు వంశపారంపర్యంగా వస్తున్న భూముల పట్టాదార్ పుస్తకాలపై జగన్ ఫొటో ఎందుకని.. సరిహద్దు రాళ్లపైనా పేర్లు రాసుకోవడమేంటని ఆయన ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో ప్రమాణ స్వీకార వేదికపై భూ చట్టం రద్దు గురించి స్పష్టత ఇస్తారని అంటున్నారు.

- మద్యం పాలసీ కూడా కీలకంగా మారింది. మద్యం వ్యాపారాన్ని తన చెప్పుచేతల్లో పెట్టుకోవాలని జగన్ భావించి దుకాణాలను ప్రభుత్వ పరం చేసిన తీరును కూడా చంద్రబాబు తీవ్రంగా ఎండగట్టారు. నాసిరకం మద్యం విక్రయాల ద్వారా ప్రజలను చంపేశారని కూడా విమర్శించారు. కనీ వినీ ఎరుగని బ్రాండ్ల పేర్లతో సొంత కంపెనీల మద్యాన్ని రుద్ది లక్షల కోట్ల ఆదాయాన్ని తన అనుచరులకు జగన్ అప్పనంగా దోచిపెట్టారనేది మరో కీలక ఆరోపణ. ఈ పరిస్థితిలో కొత్త మద్యంపాలసీ తెస్తారని అంటున్నారు.
- గత ఐదేళ్లలో ఇసుక మాఫియా వేళ్లూనుకుంది. నాగావళి, చంపావతి, సువర్ణముఖీ తదితర నదుల నుంచి ఇసుకను వైసీపీ నాయకులు తోడేశారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా ఈ ప్రాంత నదులను నుంచి విశాఖ తదితర పట్టణ ప్రాంతాలకు తరలించారు. మన్యం జిల్లాలోని నాగావళి నది నుంచి బొబ్బిలి-విజయనగరం మీదుగా విశాఖకు పెద్ద ఎత్తున బోగస్ ట్రాన్స్‌పోర్టు పత్రాలతో ఇసుకను తరలించారు. నాటు బళ్ల పేరుతో పెద్ద ఎత్తున ఇసుకను నది నుంచి ఒడ్డుకు చేర్చి లారీలు, ట్రాక్టర్లతో పట్టణ ప్రాంతాలకు తీసుకుపోయారు. ఈ తరుణంలో నూతన ఇసుక పాలసీ వచ్చేవరకు ఇసుక రవాణాపై నిషేధం విధించాల్సి ఉంది. దీనిపై టీడీపీ అధినేత చంద్రబాబు దృష్టి సారించనున్నారని అందరూ అంచనా వేస్తున్నారు. ప్రమాణస్వీకార వేదికపై ఏమైనా స్పష్టత ఇవ్వొచ్చు.



అధినేతను కలిసిన తాజా ఎమ్మెల్యేలు

విజయనగరం (ఆంధ్రజ్యోతి)/శృంగవరపుకోట: విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మీ గజపతిరాజు, ఎస్.కోట నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన కోళ్ల లలితకుమారిలు టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడును సోమవారం మంగళగిరిలోని ఆయన స్వగృహంలో కలిశారు. పుష్పగుచ్ఛాలు అందించి అధినేతకు శుభకాంక్షలు తెలిపారు. అదితి అయన నుంచి ఆశీస్సులు అందుకున్నారు. జిల్లాలోనే 60వేలకు పైగా ఓట్లు సాధించిన అదితిని చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలు పార్టీపై పెట్టుకున్న నమ్మకాన్ని గుర్తుంచుకుని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కాగా మంగళవారం జరిగే టీడీఎల్పీ మీటింగ్‌లో వీరిద్దరూ పాల్గొని బుధవారం ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి హాజరవుతారని సమాచారం. లలితకుమారితో పాటు ఆమె భర్త టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలజీ అప్పలరామప్రసాద్ కూడా ఉన్నారు.



పాలిథిన్ ముప్పు



- జిల్లాలో విచ్చలవిడిగా వినియోగం
- ఎక్కడికక్కడే ప్లాస్టిక్ కుప్పలు
- కన్నెత్తి చూడని అధికారులు
- వాటిని తింటున్న మూగజీవాల మృత్యువాత
- విజయనగరంలో 70 దుకాణాల్లో పాలిథిన్ సంచుల విక్రయం

పాలిథిన్ వినియోగం ప్రమాదం.. పర్యావరణానికి పెనుముప్పు... ప్రతి ఒక్కరూ పాలిథిన్ సంచులకు బదులు కాగితపు సంచులు లేదా వస్త్రంతో కూడిన సంచులు వినియోగించాలని శాస్త్రవేత్తల నుంచి పర్యావరణ వేత్తల వరకూ అనేక సంవత్సరాలుగా ఎలుగెత్తి చాటుతున్నారు. విజ్ఞప్తులు చేస్తున్నారు. నేతలకు ఫిర్యాదులు ఇస్తున్నారు. అయినా వినియోగం తగ్గడం లేదు. అమ్మకాలు ఆపడం లేదు. ఇదే పంథా కొనసాగితే భవిష్యత్‌లో అనేక ఇబ్బందులు తప్పవని ప్రకృతి ప్రేమికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



(విజయనగరం రింగురోడ్డు)

విజయనగరంలో పాలిథిన్ వ్యర్థాలు గుట్టలుగుట్టలుగా పేరుకుపోతున్నాయి. వాటివల్ల అనేక అనర్థాలు చోటుచేసుకుంటున్నాయి. అయినా ప్రజల్లో మార్పు రావడం లేదు. నివారించే దిశగా అధికారులూ చర్యలు తీసుకోవడం లేదు. అమ్మకాలను కట్టడి చేయడం లేదు. పాలిథిన్ కవర్లు తిని గోవులు చనిపోయిన ఘటనలు నగరంలో అనేకసార్లు చోటుచేసుకున్నాయి. విజయనగరంలో భారీ వర్షం కురిసేటప్పుడు కాల్వల్లోని పాలిథిన్ వ్యర్థాలు నీటి ప్రవాహానికి అడ్డుతగులుతున్నాయి. దీంతో మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తుంటుంది. అదే విధంగా ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోవడంతో పెద్దచెరువు చాలా వరకు పూడికపోయింది. ఇవి కంటికి కనిపించే పర్యవసానాలు. ఇలాంటి వెన్నో.

- పాలిథిన్ సంచుల వినియోగం వల్ల పర్యావరణానికి నష్టం జరుగుతుందన్న ఉద్దేశంతో 2022 జూలై నుంచి నగరంలో వాటిపై నిషేధం విధించారు. 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన పాలిథిన్ వినియోగం వద్దని చెప్పారు. ఒకసారి వాడి పడేసే పాలిథిన్ కవర్లు ఎక్కడా కనిపించకూడదన్నారు. అప్పట్లో నగరపాలక సంస్థ అధికారులు తయారీదారులు, విక్రయదారులు, వినియోగించేవారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. విక్రయిస్తున్న వ్యాపారులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వారికి భారీ జరిమానా విధించారు. వారి గోడౌన్లను సీజ్ చేసే వరకూ వెళ్లారు. దీంతో సిండికేట్‌గా వున్న వ్యాపారులు అప్పటి నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీరాములనాయుడిని కలిసి తయారైన వాటిని వెనక్కి పంపుతామని, ఇంకోసారి అమ్మితే కేసులు నమోదు చేయాలని రాత పూర్వకంగా హామీ ఇచ్చారు. దీంతో అధికారులు గోడౌన్‌లను సీజ్ చేయకుండా వదిలేశారు. వ్యాపారులు కొద్ది రోజుల తరువాత తిరిగి అదే పని ప్రారంభించారు. అంత వరకూ కఠిన ఆంక్షలు విధించిన అధికారులు అటువైపు చూడడం మానేశారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజాప్రతినిధులు అధికారులపై తీవ్ర ఒత్తిడి తెచ్చి వ్యాపారం వారు చేసుకుంటారని, అటువైపు వెళ్లొద్దని హుకుం జారీ చేశారని సమా చారం. పేరు చెప్పడానికి ఇష్టపడని ఓ అధికారి ఈ విషయం తెలిపారు. ఇప్పుడు ఆ ప్రజాప్రతినిధి మాజీ అయ్యారు. ఇకనైనా మార్పు వస్తుందేమో చూడాలి.
- రైతుబజార్లు, కూరగాయల దుకాణాలు, కిరణాషాపులు, మాంసంకొట్లు, హోటల్స్, టిఫిన్ బడ్డీలు, పండ్ల దుకాణాలు ఇలా ఎక్కడ చూసినా పాలిథిన్ కవర్ల వినియోగమే ప్రస్ఫుటంగా కన్పిస్తోంది. పాలిథిన్‌ని వినియోగించిన వినియోగదారులు ఆ వ్యర్థాలను ఇష్టారాజ్యంగా బయట పారబోస్తుండడంతో పరిసరాలు పాడవుతున్నాయి. వీటికి తోడు వ్యర్థాలను పాలిథిన్ సంచులను తింటున్న పశువులు, జీర్ణవ్యవస్థ పనిచేయక మృత్యువాత పడుతున్నాయి. నగరంలో మరణిస్తున్న జీవాలకు 90 శాతం ఇదే కారణమని పశు సంవర్థకశాఖ సైతం తేల్చి చెప్పింది.
- పెట్రో, కెమికల్ ద్వారా తయారయ్యే పాలిథిన్ కవర్లలో వేడి పదార్థాలు(అన్నం, సాంబారు, కూరలు) వేస్తుంటారు. ఆ కవర్లలో కార్సోజోనిక్ రసాయనం విడుదలై, పదార్థాల్లో కలిసిపోతుంది. వాటిని తినడం ద్వారా మనుషులకు క్యాన్సర్ సోకే ప్రమాదం ఎక్కువగా ఉన్నట్టు వైద్య నిపుణులు చెబుతున్నారు.
- జిల్లాలో ప్రతిరోజూ దాదాపు 200 టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోంది. అందులో పాలిథిన్ వ్యర్థాలే 80 టన్నులు ఉంటున్నాయి. నగర పాలక సంస్థలో ప్రధానంగా ప్రజారోగ్య సిబ్బంది పాలిథిన్ సంచులు అమ్ముతున్న వ్యాపారులపై నిఘా పెట్టాల్సి ఉంది. పాలిథిన్ సంచులను దిగుమతి చేసుకుంటే కేసులు నమోదు చేయాలని, భారీగా జరిమానా విధించాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు. అప్పుడే నగరంలో సింగిల్ యూజ్ పాలిథిన్ వినియోగానికి అడ్డుకట్ట పడుతుందని అభిప్రాయపడుతున్నారు.

అమ్మితే చర్యలు

నిషేధిత పాలిథిన్ కవర్లు, ప్రమాదకర పాలిథిన్ గ్లాసులను అమ్మడం చట్టారీత్యా నేరం. వారిపై కేసు నమోదు చేస్తాం. భారీ జరిమానాలు వసూలు చేస్తాం. వినియోగదారులు కూడా పాలిథిన్ నిర్మూలనకు కృషి చేయాలి.

డాక్టర్ సాంబమూర్తి, ప్రజారోగ్య అధికారి, నగరపాలక సంస్థ



మౌలిక వసతుల్లేవ్

- వడ్డీకి రుణం తెచ్చుకుని ఇళ్లు కట్టుకున్నాం
- కేంద్ర బృందం ఎదుట లబ్ధిదారుల ఆవేదన



గజపతినగరం: కేంద్ర బృందానికి సమస్యలను తెలియజేస్తున్న లబ్ధిదారులు

గజపతినగరం/ బొబ్బిలి, జూన్ 10: పేదల సొంతింటి కళ నెరవేర్చుతామని గత ప్రభుత్వం పీఎం ఆవాస్ యోజన పథకం కింద సెంటు స్థలం ఇచ్చిందని, ప్రభుత్వం ఇచ్చిన రుణం చాలక బయట వడ్డీకి రుణం తెచ్చుకుని ఇల్లు కుట్టుకు న్నామని, నేటికీ మౌలిక వసతులు కల్పించలేదని కేంద్ర బృందం ఎదుట పేదలు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని పురిటిపెంట గ్రామ పంచాయతీ రైల్వేస్టేషన్ వెనుక ఉన్న జగనన్నకాలనీలో నిర్మాణాలు, అక్కడి వసతులపై ఢిల్లీనుంచి వచ్చిన కేంద్ర అధికారులు వైఆర్‌టీ సింగ్, ఎన్‌కే వాద్రాలు సోమవారం పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడుతూ అనేక వివరాలు అడిగారు. ఇంటి స్థలం, రుణాల మంజూరు కోసం ఎవరికైనా లంచాలు ఇచ్చారా.. స్థలం మీపేరున ఉందా లేక ఇతరుల వద్ద కొనుగోలు చేశారా అంటూ ప్రశ్నించారు. ప్రభుత్వం ఇచ్చిన రుణం చాలక వడ్డీలకు రుణం తీసుకువచ్చి ఇంటి నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. రోడ్లు, ఇంటింటికి తాగునీరు, విద్యుత్ తదితర మౌలిక వసతులు కల్పించడం లేదని, శ్మశాన వాటికకు స్థలం మంజూరు చేయాలని పలువురు లబ్ధిదారులు కోరారు. బిల్లులు మంజూరు కావడంలేదని కొందరు తెలిపారు. విజయనగరం ఆర్డీవో ఎంవీ సూర్యకళ మాట్లాడుతూ రూ.42 లక్షలతో ఇంటింటికీ కోళాయిలు అందించేందుకు నిధులు మంజూరు చేశామని, రెండు రోజుల్లో పనులు ప్రారంభిస్తామని చెప్పారు. అనంతరం మండలంలోని బూదేవిపేట గ్రామంలో జల జీవన్ మిషన్ పనులను పరిశీలించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలుపై సమీక్షించారు. కేంద్ర బృందం వెంట ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ ఈ.ఉమాశంకర్, గృహనిర్మాణశాఖ పీడీ శ్రీనివాసరావు, డీఈ సత్యన్నారాయణ, తహసీల్దార్ సీహెచ్ రమేష్, ఎంపీడీవో జయింతి ప్రసాద్ ఉన్నారు.

బొబ్బిలిలోనూ

కేంద్ర పథకాల అమలుపై ఆరా

బొబ్బిలి మండలం, పట్టణంలో సెంట్రల్ టీమ్ సోమవారం పర్యటించింది. తొలుత మండలంలోని గొర్లెసీతారాంపురం గ్రామం వెళ్లారు. కేంద్ర పథకాలపై సభ్యులు వైఆర్‌టీ సింగ్, ఎన్‌కే వాద్రా ఆరా తీశారు. లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించారు. సాయంత్రం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలోనూ వివిధ పథకాల లబ్ధిదారులతో మాట్లాడారు. జీవన ప్రమాణాలు ఎలా మెరుగయ్యాయి? ఇంకా ఏమేరకు ప్రోత్సాహం అవసరం, పథకాలను మంజూరు చేసేందుకు ఎవరికైనా డబ్బులు ఇచ్చారా? అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర బృందం వెంట ఆర్డీఓ సూర్యకళ , ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఈ ఉమాశకంర్, ఈఈ, కవిత, డీఈఈ పీఎంకె రెడ్డి, ఏఈ శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సివిల్స్ ప్రిలిమ్స్

దిక్సూచి DIKSUCHI

GS Mock Questions

1. **Consider the following statements about Madurai, the capital city of the Pandya kingdom:**
   1. It has been described in Maduraikkanchi as a large grand city, enclosed by walls on three sides and the cauvery river on the fourth side.
   2. The Arthasastra mentions it as a centre of fine cotton textiles.
   3. Other lliterary sources describe it as a major craft centre.
   Which of the statements given above is correct?
   a. 1 only b. 2 and 3 only c. 1 and 2 only d. 1, 2 and 3
2. **Consider the following statements about the Jorwe culture of the Deccan:**
   1. It covers practically the whole of modern Maharashtra except the coastal Konkan district.
   2. The Pravara-Godavari valleys seem to have been the nuclear zone.
   3. The large sited if this culture yields evidence of shifting agriculture.
   Which of the statements given above is correct?
   a. 1 only b. 1 and 2 only c. 2 and 3 only d. 1, 2 and 3



3. **Man Kautuhal, a work on music, was prepared under the aegis of**
   a. Raja Man Singh of Gwalior b. Tansen
   c. Meerabai d. Amir Khusrau
4. **Which one of the following was not a part of the action programme of the Non - cooperation Movement?**
   a. The congress organization was to the reach down the village and the Mohalla level.
   b. Boycott of government affiliated schools and colleges.
   c.Taking control of the law and order machinery of the state by the Congress working committee.
   d. Surrender of titles and honors given by the government
5. **In the context of the Geological Survey of India (GSI) discovering vanadium reserves in India, consider the following statements:**
   1. Vanadium is an abundant element in the earth's crust.
   2. Vanadium is listed as one of the 30 critical minerals.
   3. Titanomagnetite is the ore of vanadium.
   4. India has the highest reserves of vanadium, while Brazil is the world's largest exporter of vanadium.
   How many of the statements given above is correct?
   a. Only One b. Only two c. Only three d. All four
6. **With reference to the Bochasanwasi Akshar Purushottam Swaminarayan Sanstha Mandir, recently inaugurated at Abhu Dhabi, consider the following statements:**
   1. It is built in the traditional Vesara style of architecture.
   2. Temple is surrounded by 'Dome of Harmony' and 'Dome of Peace.
   3. The temple has been built using cement.
   4. The temple houses seven shrines.
   Which of the statements given above are correct
   a) 1 and 3 only b) 1, 2 and 3 only
   c) 2 and 3 only d) 2 and 4 only
7. **With reference to the Bharat Ratna award, consider the following statements:**
   1. It is India's highest literary award.
   2. The announcement of award recipients usually occurs annually on India's Independence Day.
   3. The recommendations for Bharat Ratna are made by the Prime Minister to the President.
   How many of the statements given above are correct?
   a) Only one b) Only two c) All three d) None
8. **With reference to Subika painting, consider the following statements:**
   1. It is a style of painting which is linked to the Meitei community's cultural history.
   2. These paintings traditionally use handmade paper created from the bark of specific trees. Which of the statement(s) given above is/are correct?
   a) 1 only b) 2 only c) Both 1 and 2 d) Neither 1 nor 2
9. **Which of the following cities was recently added to UNESCO's Creative Cities Network (UCCN)?**
   a) Gwalior b) Junagadh c) Chittor d) Rishikesh
10. **Match List 1 and List 2 and select the correct answer using the code given below the lists:**

List 1 (Political idea)	List 2 (Thinker)
A. Human beings, unlike All other objects, posses Dignity	1. Aung San Suu Kyi
B. It is Swaraj when we learn To rule ourselves	2. Subhas Chandra Bose
C. Freedom implies not only emancipation from political bondage but also, equal distribution of wealth	3. Immanuel Kant
D. For me real freedom is freedom from fear	4. Mahatma Gandhi

Code:

	A	B	C	D
a)	3	2	4	1
b)	1	4	2	3
c)	3	4	2	1
d)	1	2	4	3

11. **Renowned classical singer Prabha Atre, who passed away recently,was an expotent of which of the following gharanas?**
    a. Kirana Gharana b. Patiala Gharana
    c. Gwalior Gharana d. Agra Gharana
12. **At which of the following places was diamond mining carried put during the Delhi Sultanate period?**
    a) Awadh b) Khambat c) Panna d) Laknauthi
13. **Consider the following the pairs:**

S.no.	Author	Contribution
1.	Dandin	Nitisara
2.	Kamandaka	Dashakumara charitha
3.	Vishakadatta	Mudrarakshasa
4.	Patanjali	Mahabhashya

How many of the following pairs is /are correctly matched?
a. Only one b. Only two c. Only three d. All four

14. **Consider the following pairs:**

S.No.	Location	Leader
1.	Malabar	C.Rajagopalachari
2.	Orissa	Bonsa Majhi
3.	Dharsana	Imam Sahib

How many of the following pairs is /are correctly matched?
a. Only one b. Only two c. Only three d. All four

15. **With reference to the colonial history of India, consider the following statements:**
    1. The Frazer Commission on Police Reforms was established during the Viceroyalty of Lord Curzon.
    2. Lord Curzon appointed the MacDonnell Commission to enquire into the results of famine operations.
    3. The 'Kitchener Controversy', during the Viceroyalty of Lord Curzon, was related to the military reforms.
    How many of the above statements is/are incorrect?
    a. Only one b. Only two c. All three d.None
16. **With reference to the Silkyara Bend -Barkot Tunnel, consider the following statements:**
    1. The silkyara Bend -Barkot Tunnel is being implemented through National Highways and Infrastructure Development Corporation Ltd. (NHIDCL).
    2. Is falls along the National Highway (NH)-205.
    3. It is a part of the 'Chardham Mahamarg Pariyojana'.
    How many of the above statements is/are correct?
    a. Only one b. Only two c.All three d. None
17. **With reference to Lake Victoria, consider the following statements:**
    1. The lake 's area is divided among Tanzania, Uganda and Kenya, and Uganda occupies the maximum area of the lake.
    2. The Equator passes through Lake Victoria.
    3. The Kagera river drains into Lake Victoria.
    How many of the above statements is /are correct?
    a. Only one b. Only two c. All three d. None

ANSWERS

1. b 2. c 3. a 4. c 5. b 6. d 7. a 8. c 9. a 10. c 11. a 12. c 13. b 14. a 15. d 16. a 17. b


Prepared by : CSB Academy, Hyderabad

మరి కొన్ని ప్రశ్నలు 'దిక్సూచి' వెబ్ పేజీలో.. సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/kgTTMK5లో చదవండి.



బ్లాక్ బస్టర్ కాంబినేషన్.. మరోసారి!

నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీనివాస్.. ఈ కాంబినేషన్‌కు తెలుగు చిత్ర పరిశ్రమలో ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. వీరిద్దరూ కలసి చేసిన 'సింహా', 'లెజెండ్', 'అఖండ' చిత్రాలు బ్లాక్ బస్టర్ హిట్ అయి, అత్యధిక వసూళ్లు సాధించి, సెన్సేషన్ క్రియేట్ చేశాయి. వీరిద్దరి కలయికలో మరో సినిమా ఎప్పుడా అని ఎదురు చూసేలా చేశాయి. ఆ ఎదురు చూపులకు తెర దించుతూ ఈ సినిమా వివరాలను బాలకృష్ణ పుట్టిన రోజు సందర్భంగా సోమవారం ప్రకటించారు. 'లెజెండ్' చిత్రాన్ని నిర్మించిన రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట ఈ భారీ సినిమాను నిర్మించనున్నారు. బాలకృష్ణ చిన్న కుమార్తె తేజస్విని ఈ చిత్రానికి సమర్పకురాలు. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ డివోషనల్ టచ్‌తో ఉంది. ఎర్రటి సూర్యుడు, పడుతున్న తోక చుక్కలు చూస్తుంటే బాలకృష్ణతో బోయపాటి మరో పవర్‌ఫుల్ సినిమా తీయబోతున్నారని అర్థమవుతుంది. అంతే కాదు బాలకృష్ణ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్ సినిమా ఇదే. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని నిర్మాతలు చెప్పారు.



మరో పవర్‌ఫుల్ పాత్రలో బాలయ్య

నందమూరి బాలకృష్ణ సినిమా అంటేనే తెలుగు నాట ఉండే సందడే వేరు. ఇప్పుడు ఆయనతో చేతులు కలిపారు దర్శకుడు బాబీ కొల్లి. మాస్‌ని మెప్పించే కథాంశంతో ఆయన రూపొందిస్తున్న చిత్రం గ్లింప్స్‌ను బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేశారు. ఇందులో బాలకృష్ణ పాత్ర పవర్‌ఫుల్‌గా ఉండబోతోందని గ్లింప్స్‌ను చూస్తే అర్థమవుతుంది. 'జాలి, దయ, కరుణ లాంటి పదాలకు అర్థం తెలియని అసురుడు' అంటూ ఓ పవర్‌ఫుల్ డైలాగ్‌తో బాలకృష్ణ పాత్రను పరిచయం చేశారు. సెల్ఫిష్‌గా ఉంటూ అసలు సిసలు వయలెన్స్ చూపించే పాత్రలో బాలకృష్ణ కనిపించనున్నారు. తెలుగులో విజయవంతమైన చిత్రాలు నిర్మించే సంస్థల్లో ఒకటైన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తోంది. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్న ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ విలన్‌గా నటిస్తున్నారు. థమన్ సంగీతం, విజయ్ కార్తిక్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.

విజయ్ సేతుపతి నట విశ్వరూపం చూస్తారు



తమిళ నటుడు విజయ్ సేతుపతి నటించిన 50వ చిత్రం 'మహరాజా'. అనురాగ్ కశ్యప్, మమతా మోహన్‌దాస్, అభిరామి కీలక పాత్రలు పోషించారు. నిథిలన్ స్వామినాథన్ దర్శకత్వంలో సుధన్ సుందరమ్, జగదీశ్ పళనిసామి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 14న విడుదలవుతోంది. సోమవారం ఈ సినిమా ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా హీరో విజయ్ సేతుపతి మాట్లాడుతూ "ఈ సినిమా విజయంపై అంతా నమ్మకంగా ఉన్నాం. తెలుగు ప్రేక్షకులందరికీ ఈ సినిమా నచ్చుతుంది" అని చెప్పారు. "మాస్, క్లాస్ ప్రేక్షకుల్ని అలరించే ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'మహరాజా'. విజయ్ సేతుపతి నటవిశ్వరూపం ఇందులో చూస్తారు" అని నిర్మాత ఎన్వీ ప్రసాద్ అన్నారు. ఈ చిత్రానికి ఎడిటర్: ఫిలోమిన్ రాజ్, డీఓపీ: దినేశ్ పురుషోత్తమన్, సంగీతం: బి.అజనీశ్ లోక్‌నాథ్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎ.కుమార్.

విడుదలకు సిద్ధమైన రాజావారు



జూనియర్ ఎన్టీఆర్ బావమరిది నార్నే నితిన్, సంపద హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం 'శ్రీశ్రీశ్రీ రాజావారు' చిత్రం సెన్సార్ పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమైంది. సతీశ్ వేగేశ్న దర్శకత్వంలో చింతపల్లి రామారావు ఈ సినిమాను నిర్మించారు. ఆయన మాట్లాడుతూ 'అన్ని కమర్షియల్ అంశాలు కలిగిన సినిమా ఇది. దర్శకుడు సతీశ్ చిత్రాన్ని చక్కగా తీర్చిదిద్దారు. ప్రతి ఒక్కరినీ ఎంటర్‌టైన్ చేసే సినిమా ఇది. చిత్రం బాగుందని సెన్సార్ సభ్యులు ప్రశంసించారు. త్వరలో విడుదల చేస్తాం' అని చెప్పారు. రావు రమేశ్, నరేశ్, రఘు కుంచె, ప్రవీణ్, రచ్చ రవి తదితరులు నటించిన ఈ చిత్రానికి పాటలు: ప్రియమణి, సంగీతం: కైలాష్ మీనన్, ఫొటోగ్రఫీ: దాము నర్రావుల, సమర్పణ: రంగాపురం రాఘవేంద్ర.

అద్భుతమైన కల 'కల్కి'



అందరూ ఎప్పుడెప్పుడా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా 'కల్కి 2898 ఏ.డీ'. ప్రభాస్ నటించిన ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌కు నాగ్‌అశ్విన్ దర్శకత్వం వహించగా, అశ్వనీదత్ నిర్మించారు. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, రాజేంద్రప్రసాద్, పశుపతి, దీపికా పదుకొనే, దిశా పటానీ కీలక పాత్రలు పోషించారు. ఈ నెల 27న సినిమాను ఐదు భారతీయ భాషలతో పాటు ప్రపంచవ్యాప్తంగా మరిన్ని భాషల్లో విడుదల చేయనున్నారు. సోమవారం ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు. అత్యద్భుత సాంకేతిక విలువలతో విజువల్ వండర్‌లా ఉన్న ఈ ట్రైలర్‌లోని వీఎఫ్ఎక్స్ షాట్స్, డైలాగ్స్, నటీనటుల పర్ఫామెన్స్, నేపథ్య సంగీతం మరో స్థాయిలో ఉన్నాయి. ట్రైలర్ విడుదల చేసిన అనంతరం దర్శకుడు నాగ్‌అశ్విన్ మాట్లాడుతూ "ఒక దర్శకుడిగా నాకు ఇండియన్ మైథాలజీ, సైన్స్ ఫిక్షన్ అంటే చాలా ఇష్టం. ఈ సినిమాలో ఆ రెండింటినీ మిక్స్ చేశాను. ఈ ప్రయోగం థియేటర్లలో సినిమాను చూసే ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇస్తుంది. ఈ సినిమా ఒక అద్భుతమైన కలలాంటిది. ఆ కలను తెరపైకి తెచ్చేందుకు చాలా సమయం పట్టింది. ఈ ప్రయాణంలో చిత్ర బృందం పడిన శ్రమ అంతా ఇంతా కాదు. టీమ్ అంతా ప్రాణం పెట్టి పనిచేయడంతోనే ఈ సినిమా అవుట్‌పుట్ అనుకున్న దాని కంటే పది రెట్లు బాగా వచ్చింది" అని అన్నారు.



ఇది నా అదృష్టం

'సీతయ్య', 'లాహిరి లాహిరి లాహిరిలో', 'దేవదాసు' వంటి బ్లాక్‌బస్టర్స్‌కు దర్శకత్వం వహించిన డైరెక్టర్ వై.వీ.ఎస్. చౌదరి. దాదాపు 9 ఏళ్ల గ్యాప్ తర్వాత ఆయన ఓ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. వై.వీ.ఎస్.చౌదరి సతీమణి యలమంచలి గీత ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సోమవారం నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమాను ఆయన ప్రకటించారు. ఇంకా టైటిల్ ఖరారు కాని ఈ చిత్రంతో నందమూరి జానకిరామ్ తనయుడు నందమూరి తారకరామారావు కథానాయకుడిగా పరిచయమౌతున్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వై.వీ.ఎస్.చౌదరి మాట్లాడుతూ "మంచి కథతో మీ ముందుకు వస్తున్నాను. నందమూరి వంశం నుంచి నాలుగో తరానికి చెందిన నటుడ్ని పరిచయం చేస్తున్నందుకు ఆనందంగా ఉంది. నిజానికి ఇది నా అదృష్టంగా భావిస్తున్నాను. నా ప్రతీ సినిమాలాగే ఇందులోనూ సంగీతానికి, సాహిత్యానికి పెద్దపీట ఉంటుంది. త్వరలోనే ఈ సినిమాలోని హీరోని, హీరోయిన్‌ను, మిగతా చిత్ర బృందాన్ని పరిచయం చేస్తాను" అని చెప్పారు. ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: రమేశ్ అత్తిలి.

'చిత్రజ్యోతి'లో మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/Q2Rov6p లో చదవండి.

ఇప్పుడైనా పరిస్థితి మారేనా?

- చినమేరంగి డిపో నుంచి సగం మందికే అందుతున్న రేషన్
- తెలిసినా స్పందించని సివిల్ సప్లయిస్ అధికారులు
- న్యాయం చేయాలని కార్డుదారులు డిమాండ్

(జియ్యమ్మవలస)

దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు ప్రతి నెల సక్రమంగా, సకాలంలో నిత్యావసర సరుకులు అందివ్వాలని గత ప్రభుత్వం ఇంటి వద్దకే రేషన్ కార్యక్రమాన్ని చేపట్టింది. దీనికై ప్రత్యేకంగా ఒక వాహనాన్ని, ఎండీయూ ఆపరేటర్‌ను, హెల్పర్‌ను నియమించి రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగించింది. కానీ చాలా చోట్ల కొంతమందికే రేషన్ అందే పరిస్థితి నెలకొంది. దీనికి ప్రధాన కారణం సివిల్ సప్లయిస్ అధికారుల తనిఖీలు, పర్యవేక్షణ లేకపోవడమేనని పలువురు అభిప్రాయపడుతున్నారు. పూర్తిస్థాయిలో రేషన్ అందకపోవడంపై రేషన్ లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనికి ప్రత్యక్ష సాక్ష్యం మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణి స్వగ్రహం చినమేరంగిలో రేషన్ డిపో నంబరు 7లో దుస్థితే.

ఈ రేషన్ డిపోలో మొత్తం 500 రేషన్ కార్డులు ఉన్నాయి. వీరందరికీ ప్రతి నెల రేషన్ పంపిణీ చేయడానికి 94 క్వింటాళ్ల బియ్యం రేషన్ డీలర్ కడగల శ్రీనివాసరావు ఇండెంట్ పెట్టి సక్రమంగా అందేలా చూడాలి. కానీ ఎప్పుడూ పూర్తిస్థాయిలో రేషన్ విడిపించే దాఖలాలు లేవు. దీంతో లబ్ధిదారులకు సగం మందికే రేషన్ అందుతోంది. ఈ నెలలో కేవలం 47 క్వింటాళ్ల బియ్యం మాత్రమే తెచ్చి ఎండీయూ ఆపరేటర్‌కు అప్పగించారు. దీంతో ఏమి చేయాలో తెల్చుకోలేక చివరికి ఎంతమంది కార్డులకు వస్తే అంతమందికి మాత్రమే పంపిణీ చేస్తున్నారు. ఇంకా 250 కార్డులకు రేషన్ సరిపోక ఇవ్వడం లేదు. ప్రతి నెల ఇదే పరిస్థితి ఉన్నా సంబంధిత అధికారులు మాత్రం తగు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఫలితంగా కార్డుదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొందరు ఆకలి పస్తులతో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

ఇక్కడ రేషన్ సక్రమంగా ఇవ్వకపోవడంతో రేషన్ అందని లబ్ధిదారులు ఎవరైనా పక్క గ్రామాల డిపోల నుంచి రేషన్ విడిపించుకుని తీసుకుంటే ఆ డీలర్‌పైనా ఈ రేషన్ డిపో డీలరు ఫిర్యాదు చేసిన సందర్భాలు లేకపోలేదు. దీనిపై జిల్లాస్థాయి అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కార్డుదారులు డిమాండ్ చేస్తున్నారు.

తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం

మాకు ప్రతి నెల రేషన్ విషయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. అందిన వారికి అందుతుంది గాని మిగిలిన వారికి రేషన్ అందడం లేదు.

- వెలగాడ చంద్రరావు, కార్డుదారుడు, చినమేరంగి



డిపో సమీపంలో పంపిణీ చేస్తున్న రేషన్

పూర్తి విచారణ చేపడతాం

చినమేరంగి ఏడో నెంబర్ రేషన్ డిపోలో లబ్ధిదారులకు రేషన్ అందకపోవడంపై పూర్తి విచారణ చేస్తాం. తదనుగుణంగా బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుని, వచ్చే నెల నుంచి ఇటువంటి సమస్య లేకుండా చూస్తాం.

- ఆర్.పకీరు, డిప్యూటీ తహసీల్దార్, జియ్యమ్మవలస

ఆ ఉద్యోగుల్లో టెన్షన్.. టెన్షన్

- కొత్త ప్రభుత్వం రాకతో బదిలీల భయం

కలెక్టరేట్, జూన్ 10: నిన్నమొన్నటి వరకూ వైసీపీ ప్రజాప్రతినిధులతో అంటకాగిన అధికారులకు ఇప్పుడు కొత్త ప్రభుత్వం అధికారంలోకి రావడంతో బదిలీల భయం పట్టుకుంది. ఇష్టం వచ్చినట్లు పనిచేసిన అధికారుల్లో టెన్షన్ నెలకొంది. తప్పకుండా బదిలీ అవుతామన్న బెంగ వేధిస్తోంది. ఇప్పటికే కొత్తగా ఏర్పాటైన ప్రభుత్వం ఉద్యోగుల బదిలీలు ఉంటాయని వారి వాట్సాప్ గ్రూపుల్లో సమాచారం రావడంతో సతమతం అవుతున్నారు. జీరో సర్వీసును బేస్ చేసుకుని బదిలీలు ఉంటాయన్న అంశం వైరల్ అవుతోంది. ఇది గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకూ పనిచేస్తున్న ఉద్యోగుల్లో హాట్ టాపిక్ అయ్యింది. గత ఐదేళ్ల నిబంధనల ప్రకారం పనిచేసిన ఉద్యోగుల్లో ఎటువంటి టెన్షన్ లేదుగాని, నిబంధనలు అతిక్రమించిన వారు ఆలోచనలో పడ్డారు.

ఎన్నికల్లో గెలుపొందిన ప్రజా ప్రతినిధులను కూడా ప్రసన్నం చేసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. కొత్త నేతలు తమను నమ్ముతారా? లేదా? అని సందేహిస్తున్నారు. ప్రధానంగా గ్రామ, మండల స్థాయిల్లో రెవెన్యూ, పంచాయతీ రాజ్, వ్యవసాయ, వెలుగు, విద్యుత్, వైద్య ఆరోగ్య శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగులు సముచిత స్థానాలను ఎంచుకునే పనిలో ఉన్నారు. రెవెన్యూ పంచాయతీ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రధానంగా బదిలీల ఫీవర్ పట్టుకుంది. కాగా జిల్లాలో ఎన్నికల ముందు తహసీల్దార్లు, ఎంపీ డీవోలు, ప్రత్యేక ఉప కలెక్టర్లను ఇతర జిల్లాలకు బదిలీ చేసిన సంగతి తెలిసింది. తిరిగి వారు సొంత జిల్లాలకు రానున్నారు. ఇప్పటికే కొంత మంది అధికారులు గెలు పొందిన ఎంఎల్ఏల వద్దకు వెళ్లి తమకు కావాల్సిన స్థానం ఇప్పించేలా చూడాలని కోరుతున్నారు. ప్రజా ప్రతినిధులను కలిసి శుభాకాంక్షలు చెబుతూ తమను గుర్తించుకోవాలని సమస్యను విన్నవిస్తున్నారు. అయితే ఒకేచోట ఐదు సంవత్సరాలు సర్వీసు పూర్తిచేసుకున్న అధికారులు జిల్లాలో చాలా మంది ఉన్నారు. ప్రభుత్వం బదిలీల జీవో ఇస్తే తప్పకుండా వారంతా బదిలీ కావాల్సి ఉంటుంది. ఏం జరుగుతుందో చూడాలి.

జనసేన ఎమ్మెల్యేలను కలిసిన స్థానిక జనసైనికులు

శృంగవరపుకోట, జూన్ 10: స్థానిక జనసేన నాయకులు ఈ ఎన్నికల్లో గెలిచిన జనసేన ఎమ్మెల్యేలు లోకం మాదవి, వంశీకృష్ణయాదవ్, పంచకర్ల రమేష్‌బాబులను సోమవారం కలిశారు. స్థానిక నేత ఒబ్బిన సన్యాసి నాయుడు ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపారు.

15 నుంచి రైతు కూలీ సంఘం రాష్ట్ర మహాసభలు

విజయనగరం దాసన్నపేట: రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించేందుకు ఈ నెల 15 నుంచి 17 వరకూ ఏలూరులో నిర్వహించనున్న రైతు కూలీ సంఘం మహాసభలకు జిల్లా నుంచి భారీ ఎత్తున రైతు కూలీలు హాజరై విజయవంతం చేయాలని ఏఐఎఫ్‌టీయూ నాయకులు బెహరా శంకరరావు, రెడ్డి నారాయణరావులు పిలుపునిచ్చారు. సోమవారం ఐడీఎస్ఎంటీ మున్సిపల్ షాపింగ్ సమీపంలో గోడపత్రికలను, కరపత్రాలను విడుదల చేశారు.

ప్రమాణ స్వీకారానికి వెళ్లేందుకు సన్నద్ధం

లక్కవరపుకోట: తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఏపీ ముఖ్యమంత్రిగా బుధవారం ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంగా ఎస్.కోట నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో నేతలు, కార్యకర్తలు తరలి వెళ్లేందుకు సన్నద్ధం అవుతున్నారు. కోళ్ల లలిత కుమారి మూడోసారి ఎమ్మెల్యేగా పగ్గాలు చేపట్టబోతున్నారు. ఈ నేపథ్యంలో అధినేత ప్రమాణ స్వీకారానికి వెళ్లేందుకు నియోజకవర్గం నుంచి 4 బస్సులు, 60కి పైగా కార్లు ఏర్పాటు చేస్తున్నట్టు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కేబీఏ రాంప్రసాద్ తెలిపారు.

నవధాన్యాలపై అవగాహన

బాడంగి: వీరసాగరం రైతు భరోసా కేంద్రం వద్ద సోమవారం నవధాన్యాల సాగుపై మండల వ్యవసాయాధికారిణి కె.శిరీష రైతులకు అవగాహన కల్పించారు. వీటి ఉపయోగాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో వీఏఏ సతీష్ కుమార్, ఈశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

విద్యా కానుక స్టాక్‌పాయింట్ పరిశీలన



స్టాక్ పాయింట్‌ను పరిశీలిస్తున్న జిల్లా విద్యాశాఖాధికారి

వేపాడ: మండల కేంద్రంలోని విద్యా కానుక స్టాక్ పాయింట్‌ను జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమ్‌కుమార్ సోమవారం సందర్శించారు. పాఠశాలల వారీగా పంపిణీకి సిద్ధంగా ఉంచిన కిట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖాధికారి బాల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

బకాయిల కోసం మున్సిపల్ కార్మికుల సమ్మె

సాలూరు రూరల్: వేతన బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్మికులు సోమవారం నుంచి సమ్మె చేస్తున్నారు. వీటిని చెల్లించకుంటే సమ్మె చేస్తామని కొద్దిరోజుల క్రితం మేనేజ్‌మెంట్‌కు సమ్మె నోటీసు ఇచ్చారు. అయినా ఎటువంటి హామీ రాకపోవడంతో సమ్మెకు దిగాల్సి వచ్చిందని యూనియన్ నేతలు శంకరరావు, రాముడు అన్నారు. తాము సమస్యలను చెప్పడానికి వెళ్లినా కమిషనర్ నుంచి సరైన స్పందన లేకపోవడంతో చేసేది లేక సమ్మెకు దిగామన్నారు. మరణించిన కార్మిక కుటుంబాలను కౌన్సిల్ తీర్మానం ప్రకారం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఇందు, స్వప్న, రవి, శ్రీను, అప్పలస్వామి, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లలో పేరుకుపోయిన చెత్త

మున్సిపల్ కార్మికులు సోమవారం నుంచి సమ్మెకు దిగడంతో ఇళ్లలో చెత్త పేరుకుపోయింది. ఇంటింటి నుంచి కార్మికులు చెత్త సేకరిస్తారు. ఆదివారం సెలవు కావడంతో రాలేదు. సమ్మెకు దిగడంతో రెండో రోజు రాలేదు. దీంతో ఇళ్లలో చెత్త పేరుకుపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో సమ్మెను మున్సిపల్ అధికారులు, కార్యవర్గం నిలువరించలేకపోవడం పట్ల పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.



సమ్మెలో ఉన్న మున్సిపల్ కార్మికులు

కూటమి నాయకుల సంబరాలు



కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులు

విజయనగరం (ఆంధ్రజ్యోతి) జూన్ 10: విజయనగరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీచేసిన, పూసపాటి అదితి విజయలక్ష్మీ గజపతిరాజు విజయానికి కృషిచేసిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపే కార్యక్రమాన్ని నగర టీడీపీ నేతలు చేపట్టారు. ఇందులో భాగంగా గత మూడురోజుల నుంచి, నగరంలోని 20, 21, నాగవంశ పువీధి, అవనాపు వీధి, మరిడమ్మచెట్టు, బుచ్చెన్న కోనేరు, శాంతినగర్ తదితర ప్రాంతాల్లో కృతాజ్ఞాభివందనాలు కార్యక్రమం చేపట్టారు. టీడీపీ విజయానికి పాల్పడిన ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని, వచ్చే ఐదేళ్లు సంక్షేమం, అభివృద్ధి ప్రజలకు అందిస్తామని టీడీపీ నేతలు ప్రజలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయుకులు కాళ్ల గౌరీశంకర్, గాడు అప్పారావు, పొన్నగంటి శంకరావు, బోని శ్రీనివాసరావు, హంస శ్రీను, కాళ్ల నారాయణరావు, రేజేటి లక్షణరావు తదితరులు పాల్గొన్నారు.

లోకేశ్‌తో బేబీనాయన భేటీ



బొబ్బిలి, జూన్ 10: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌ను బొబ్బిలి తాజా ఎమ్మెల్యే ఆర్‌వీఎస్‌కేకే రంగారావు (బేబీనాయన) సోమవారం అమరావతిలో కలుసుకున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మంగళగిరి నుంచి లోకేశ్, బొబ్బిలి నుంచి బేబీనాయనలు అత్యధిక మెజారిటీలతో గెలుపొందిన సంగతి తెలిసిందే. పార్టీ అధినేత చంద్రబాబునాయుడు మార్గదర్శకత్వంలో పార్టీని రాష్ట్రవ్యాప్తంగా ఎంతో సమర్థవంతంగా, విజయవంతంగా నడిపించి మంచి ఫలితాలు సాధించారని లోకేశ్‌ను కొనియాడుతూ బేబీనాయన ఆలింగనం చేసుకున్నారు. ఈ మేరకు లోకేష్ పలు సూచనలు చేసినట్టు బేబీనాయన స్థానిక విలేకర్లకు ఒక ప్రకటనలో తెలిపారు.

లోకేష్‌ను కలిసిన రావాడ



రాజాం: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను ఆ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రావాడ సీతారాం మంగళగిరిలో పార్టీ కార్యాలయంలో సోమవారం కలుసుకున్నారు. కుటమి విజయం సాధించడంతో లోకేష్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. చీపురుపల్లి నియోజక వర్గంలో పొలిట్ బ్యూరో సభ్యుడు కిమిడి కళావెంకటరావు విజయానికి అన్ని విధాలుగా కృషి చేసినందుకు సీతారాంకు అభినందించారు.

తిరుమలరావుకు సత్కారం

రాజాం: విజయనగరం జిల్లా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత కుదమ తిరుమల రావును సత్కరించారు. శిష్టకరణ ప్రభుత్వ ఉద్యోగుల సంక్షే మ సంఘం ఏర్పాటుచేసి 12 ఏళ్ల పూర్తయిన సందర్భంగా పుష్కర ఉత్సవాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సంఘం రూపొందించిన పుష్కర ఉత్సవం అన్న సంకలనాన్ని ఒడిశా రాష్ట్ర హైకోర్టు న్యాయాధికారి జస్టిస్ మురహరి శ్రీ రమన్ ఆవిష్కరించారు. అనంతరం తిరుమలరావును శిష్టకరణ ఉద్యోగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బలివాడ బాల భాస్కరరావు, సంపాదకులు నిడగంటి పట్నాయకుని ధూళికేశవరావు, విశ్రాంత విద్యాశాఖ అధికారి నాగభూషణరావు సన్మానించారు.

గీతకార్మిక కుటుంబాన్ని ఆదుకోండి

శృంగవరపుకోట రూరల్ జూన్ 10: గతనెల 26న తాటిచెట్టు పైనుంచి కళ్లుగీస్తు జారిపడ్డ సంతోష్ కుటుంబాన్ని ఈ ప్రభుత్వం రూ.10లక్షలు పరిహారం ఇచ్చి ఆదుకోవాలని కోరుతూ జిల్లా గీతకార్మికసంఘ అధ్యక్షుడు, గౌరవ అధ్యక్షుడు కొల్లి అప్పారావు, పురం అప్పారావు కోరారు. ఈవిషయంపై సోమవారం గోపాలపల్లి సచివాలయంకు వెళ్లి అక్కడ సిబ్బందికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో స్థానిక నేతలు ఉన్నారు.



వినతిపత్రం ఇస్తున్న గీతకార్మిక సంఘ నేతలు

నేడు చింతాలమ్మ అనుపోత్సవం



లక్కవరపుకోట: రేగ పంచాయతీ శివారు గ్రా మం పెదిరెడ్లపాలెంలో వెలసిన చింతాలమ్మ తల్లి అనుపోత్సవం మంగళవారం జరగనుంది. గ్రామస్థులు సోమవారం తొలేళ్ల పండుగ నిర్వహించారు. పదేళ్ల త రువాత పండుగ నిర్వహిస్తున్నందున మొక్కులు చెల్లించుకునేందుకు విశాఖ, విజయనగరం జిల్లాల నుంచి భక్తులు భారీగా హాజరు కానున్నట్టు గ్రామ పెద్దలు తెలిపారు.

వరి విత్తనాలు పంపిణీ

రామభద్రపురం: మండలంలో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కు వరి విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని వ్యవసాయాధికారి వి.వెంకటయ్య తెలిపారు. మండల వ్యవసాయ కార్యాలయంలో సోమవారం ఆయన రైతులకు వరి విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ కేజీకి 10 శాతం సబ్సిడీ కింద ఈ విత్తనాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈవో కొండలరావు, రైతులు పాల్గొన్నారు.



వరి విత్తనాలు పంపిణీ చేస్తున్న ఏవో

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

విజయనగరం రూరల్: సినీ నటుడు నందమూరి బాలకృష్ణ పుట్టిన రోజు సందర్భంగా సోమవారం ప్రేమ సమాజంలో వృద్ధులకు నందమూరి అభిమాన సంఘ ప్రతినిధులు దుప్పట్లు పంపిణీ చేశారు. అంతకుముందు కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఐవీపీ రాజు, కనకల మురళీమోహన్‌లు, ప్రసాదుల ప్రసాద్, ఆల్తి బంగారుబాబు, జిల్లా నందమూరి అభిమాన సంఘ ప్రతినిధులు కాగిత శ్రీనివాస్ యాదవ్, కనకల మన్మథ, బంటుపల్లి రమేష్, కామేష్, దువ్వ రాము, దుర్గాప్రసాద్, ఇప్పిలి రామారావు, జమ్ము ప్రసాద్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి: ప్రముఖ సినీహీరో, టీడీపీ నాయకుడు నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను సోమవారం నందమూరి యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బర్త్‌డే కేక్ కట్ చేసిన అనంతరం స్థానిక సీహెచ్‌సీలో రోగులకు రొట్టెలు, పళ్లు పంపిణీ చేశారు. పట్టణ టీడీపీ అధ్యక్షుడు రాంబార్కి శరత్‌బాబు చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యువసేన ప్రతినిధులు పడాల శ్రీను, పితాని శ్రీనివాసరావు, ఎన్.మాధవ్, సత్యనారాయణ, బీసపు ఉమా, బొట్ట అప్పలు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యం మెరుగుపడేదెప్పుడు?

రామభద్రపురం: గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్య లోపంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈగలు, దోమలు వృద్ధి చెంది వివిధ రకాల వ్యాధులు ప్రబలుతున్నా పట్టించుకునే వారే కరువవుతున్నారు. ముఖ్యంగా పాఠశాలలు, గ్రామ నడిబొడ్డునే పారిశుద్ధ్య లోపం కనిపిస్తోంది. మండల పరిధిలోని ఆరికతోట గ్రామ డీపీఈపీ స్కూల్ పక్కనే చెత్త పెద్ద ఎత్తున పేరుకుపోవడంతో గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని తెలిపారు. ఇప్పటికైనా స్పందించి పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



పాఠశాల వద్ద పేరుకుపోయిన చెత్త

పనిదినాలను నష్టపోకండి

- కాంట్రాక్టు కార్మికులందరూ జాజ్‌పూర్ యూనిట్‌కు వెళ్లాలి
- జేఎస్ఎల్ కార్మికులకు యాజమాన్యం బహిరంగ లేఖ

కొత్తవలస, జూన్ 10 : జిందాల్ నగర్‌లోనున్న జేఎస్ఎల్ కర్మాగార యాజమాన్యం సోమవారం బహిరంగ లేఖను విడుదల చేసింది. కార్మిక చట్టాలను అనుసరించే రెగ్యులర్ కార్మికులకు జూన్ 1 నుంచి లే ఆఫ్ ఇవ్వడానికి అంగీకరించినట్టు డీజీఎం(హెచ్‌ఆర్) జి.గోపాలకృష్ణ పేరుతో లేఖను విడుదల చేసింది. ఉత్పత్తికి సంబంధించిన ముడిసరుకు కొరత, మార్కెట్‌లో సరైన ధర లేకపోవడం, 2023 అక్టోబర్ నుంచి ముడి సరుకు పూర్తిగా లభించకపోయినా ఈ ఏడాది మే నెల 16 వరకు కర్మాగారాన్ని ఆపకుండా కొన్ని సమయాలలో ఒక ఫర్నేసుతోనే నడిపినట్టు తెలిపారు. ఉత్పత్తి వ్యయం పెరిగిపోవడం, ఆర్థికపరమైన నష్టాలను ఎదుర్కోలేక మే 17 నుంచి తాత్కాలికంగా కర్మాగారాన్ని షట్టింగ్ డౌన్ చేసినట్టు వివరణ ఇచ్చింది. కాంట్రాక్టు కార్మికులకు మానవతా దృక్పథంతో ఒడిశాలోని జాజ్‌పూర్ కర్మాగారంలో పని కల్పించడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్టు పేర్కొన్నారు. ఇప్పటికే కాంట్రాక్టు కార్మికులు చాలా పనిదినాలను నష్టపోయారని... మరిన్ని పనిదినాలు నష్టపోకుండా యాజమాన్యానికి సహకరించి జాజ్‌పూర్ యూనిట్‌కు వెళ్లి పని చేసుకోవాలని సూచించారు.

- గత నెల 17 నుంచి కర్మాగారం మెయిన్ గేట్ వద్ద చేస్తున్న నిరసన కార్యక్రమాన్ని సోమవారం కూడా కార్మికులు కొనసాగించారు. 57 మందికి మాత్రమే లేఆఫ్ ప్రకటించిన యాజమాన్యం తమకెందుకు లే ఆఫ్ ఇవ్వదని 264 మంది కార్మికులు ప్రశ్నించారు. రాష్ట్రం కాని రాష్ట్రంలో తమకు ఎటువంటి సౌకర్యాలు కల్పిస్తారో యాజమాన్యం చెప్పడం లేదన్నారు. కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు అప్పలరాజు, గాడి అప్పారావు, నమ్మి చినబాబు, బొట్టా రాము, గొంప దుర్గా ఉమేష్, పీవీ రత్నాజీ, గొంప నాయుడు తదితరులు పాల్గొన్నారు.



నిరసన శిబిరంలో పాల్గొన్న తెలుగుదేశం నాయకులు

ఆర్టీసీ బస్సులో గంజాయి స్వాధీనం



స్వాధీనం చేసుకున్న గంజాయితో పోలీసులు, తహసీల్దార్

దత్తిరాజేరు, జూన్ 10: పెదమానాపురం రైల్వే గేటు వద్ద ఆర్టీసీ బస్సులో గంజాయి స్వాధీనం చేసుకున్నట్టు పెదమానాపురం ఎస్ఐ శిరీష సోమవారం తెలిపారు. దీనికి సంబంధించి ఆమె తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సాలూరు నుంచి విశాఖపట్టణం వెళ్లే ఆల్ట్రా డీలక్స్ బస్సులోకి రామభద్రపురంలో కొంతమంది పాసింజర్లు ఎక్కగా డ్రైవర్ కం కండక్టర్ పెదమానాపురం వద్ద రైల్వేగేటు పడడంతో టిక్కెట్లు తనిఖీ చేస్తుండడంతో ఇద్దరు వ్యక్తులు హుటాహుటిన బస్సు దిగి పారిపోయారు. దీంతో అనుమానం వచ్చిన డ్రైవర్ గణపతి వారు కూర్చున్న సీటు వద్ద బ్యాగులు తనిఖీ చేయగా గంజాయి ఉండడంతో పెదమానాపురం పోలీసులకు సమాచారం అందజేశారు. నిందితులు ఇద్దరు ఒడియా భాష మాట్లాడుతున్నట్టు డ్రైవర్ తెలిపాడు. బస్సులో నుంచి 14.3 కేజీల గంజాయి స్వాధీనం చేసుకుని కేసు నమోదుచేశామని, నిందితుల కోసం గాలింపు నిర్వహిస్తున్నామని, పట్టుకున్న గంజాయిని తహసీల్దార్ సుదర్శనరావు సమక్షంలో అప్పగించినట్టు తెలిపారు.

ఉపాధ్యాయుడి ఆత్మహత్య

పార్వతీపురం రూరల్: ఉపాధ్యాయుడు ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించి రూరల్ ఎస్ఐ దినకరన్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని చిన్నబొండపల్లి గ్రామంలో సిత్త పాపారావు(45) మండలంలోని చందలంగి గ్రామంలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో గ్రామంలో ఓ చెట్టుకు ఉరివేసుకుని సోమవారం ఉదయం కనిపించాడు. పాపారావుకు భార్యతో పాటు ఇద్దరు కుమారులు ఉండగా, ఒక కుమారుడికి వివాహమైంది. ఈ ఘటనకు పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. దీనిపై రూరల్ ఎస్ఐ దినకరన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



జగదీశ్ (ఫైల్)

బొబ్బిలి, జూన్ 10: బొబ్బిలి పట్టణంలోని సాయినగర్‌కు చెందిన నాయుడు జగదీశ్‌కుమార్(30) సోమవారం తెల్లవారుజామున మృతి చెందాడు. పోలీసు హెడ్ కానిస్టేబుల్ మంగమ్మ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జగదీశ్‌కుమార్ ఆదివారం రాత్రి స్థానిక ఐటీఐ కాలనీలో తన స్నేహితుని ఇంటి వద్ద నుంచి బైకుపై తిరిగి వస్తుండగా ఫ్లైఓవర్ బ్రిడ్జిపై అదుపు తప్పి ఫుట్‌పాత్‌ను ఢీకొనడంతో పెద్ద పూలకుండీ తగిలి జగదీశ్ కుమార్ తీవ్ర గాయాలపాలయ్యాడు. వెంటనే స్థానికులు క్షతగాత్రుడిని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి ప్రథమ చికిత్స చేశారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హుటాహుటిన విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం ఉదయం 4.30 గంటలకు కన్నుమూశాడు. మృతునికి తల్లిదండ్రులు సత్యనారాయణ, సోదరుడు ఉన్నారు. జగదీష్ కుమార్ టీడీపీ కార్యకర్తకు పార్టీకి ఎంతో సేవ చేశారని సీనియర్ టీడీపీ నేత రౌతు రామ్మూర్తి తెలిపారు. మృతదేహానికి విజయనగరం ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. హెచ్‌సీ శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మంగమ్మ వివరించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

సీతంపేట: సీతంపేటలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు.. సీతంపేట గ్రామానికి చెందిన బిడ్డిక లక్ష్మణరావు(72) సోమవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో విద్యుత్ బిల్లు కట్టడానికి సమీపంలో ఉన్న సబ్‌స్టేషన్‌కు వెళ్లాడు. బిల్లు కట్టి తిరిగి ఇంటికి బయలుదేరాడు. ముగ్గురు యువకులు ఎదురుగా ద్విచక్రవాహనంపై వచ్చి లక్ష్మణరావును బలంగా ఢీకొట్టారు. దీంతో లక్ష్మణరావు రోడ్డుపై ఎగిరిపడిపోయాడు. బలంగా తలకు గాయం తగలడంతో వెంటనే స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించగా మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదుచేసి మృతదేహాన్ని పాలకొండ ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. లక్ష్మణరావుకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. లక్ష్మణరావు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు రోదిస్తున్నారు.

మత్తులో యువకుల హల్‌చల్

బూరాడ వద్ద అడ్డువచ్చిన వారిపై దాడి

ఒకరికి స్వల్ప గాయాలు



అదుపులో ఉన్న నిందితుడు

రేగిడి, జూన్ 10: మండలంలోని బూరాడ గ్రామం వద్ద సోమవారం సాయంత్రం గుర్తు తెలియని ముగ్గురు యువకులు మత్తులో హల్‌చల్ చేశారు. వీరికి ఎదురపడిన వారిపై కవ్వింపు చర్యలకు దిగి దాడులకు తెగబడ్డారు. ఒకదశలో వారు గ్రామస్థులపై రాళ్లు విసిరినట్లు చెబుతున్నారు. ఈ ఘటనలో గ్రామానికి చెందిన లుకలాపు శ్రీనివాసరావు, మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. దీంతో గ్రామస్థులంతా తిరగబడి మత్తులో ఉన్న యువకులకు దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. ఇద్దరు యువకులు పరారు కాగా... ఒకరిని పట్టుకొని పోలీసులకు అప్పజెప్పారు. వారి వద్ద గంజాయి ఉందని... ఆ మత్తులోనే తమపై దాడులకు తెగబడినట్లు స్థానికులు చెబుతున్నారు. వారిది రాజాం మండలం గడ్డిముడిదాంగా గుర్తించారు. పట్టుబడిన ఎస్.సాయికుమార్‌పై కేసు నమోదు చేసి..దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. మిగిలిన నిందితుల కోసం గాలిస్తున్నట్టు తెలిపారు.

రామ్మోహన్‌నాయుడిని కలిసిన ఎంపీ కలిశెట్టి



రామ్మోహన్‌నాయుడికి శుభాకాంక్షలు తెలుపుతున్న కలిశెట్టి

విజయనగరం రూరల్: కేంద్రమంత్రిగా ప్రమాణం చేసిన కింజరాపు రామ్మోహన్ నాయుడిని సోమవారం ఉదయం ఢిల్లీలోని ఆయన నివాసంలో విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు కుటుంబ సభ్యులతో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. దేశానికి, రాష్ట్రానికి అత్యున్నత సేవలు అందించి, మంచి పేరు, ప్రఖ్యాతులు తెచ్చుకోవాలని ఈ సందర్భంగా ఆయనకు సూచించారు.

ద్వారకమాయి అంధుల పాఠశాలకు వసతి కల్పించండి



డీఆర్ఓ అనితకు వినతిపత్రం అందిస్తున్న బాబ్జీ

విజయనగరం దాసన్నపేట: నగరంలోని బాబా మెట్ట సమీపంలోని ద్వారక మాయి అంధుల పాఠశాలకు వసతి కల్పించాలని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ కోరారు. సోమవారం డీఆర్ఓ అనితను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాచేపల్లి ఆశా జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాఠశాలను అద్దె కట్టలేక మూసేస్తున్నామనే ప్రకటన ను ప్రసార మాధ్యమాలలో చూసి ఆవేదన చెందానన్నారు. అంధుల పాఠశాల నిర్వహిస్తున్న ఆశాజ్యోతిని ప్రభుత్వం ఆదుకోవాలని, సమస్యను పరిష్కరించాలని కోరారు.

యథేచ్ఛగా ఇసుక రవాణా

- చంపావతి నది నుంచి అక్రమంగా తరలించుకుపోతున్న వైనం
- తాగునీటి పథకాలకు పొంచి ఉన్న ముప్పు
- కఠిన చర్యలు తీసుకోని అధికారులు

నెల్లిమర్ల: నెల్లిమర్లలోని చంపావతి నది.. ఇసుక అక్రమ రవాణాదారులకు అడ్డాగా మారింది. ఇసుక అక్రమ రవాణాపై కోర్టులు, ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు పెట్టినా.. అధికారులు ఎన్ని సార్లు దాడులు చేస్తున్నా.. అక్రమార్కులకు చీమ కుట్టినట్లు కూడా లేకుండా పోతున్నది. రాత్రీ పగలు అనే తేడా లేకుండా ఇసుకను తరలించుకుపోతున్నారు. నెల్లిమర్ల రామతీర్థం జంక్షన్ సమీపంలోని రామతీర్థం రోడ్డు వంతెన వద్ద, సారిపల్లి ప్రాంతాల్లో చంపావతి నదిలో ఇసుక కోసం తవ్వకాలు జరుపుతున్నారు. అలాగే కొండపేట వద్ద, జరజాపుపేట శ్మశాన వాటికలకు దగ్గర్లో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. చంపావతి నది నుంచి రోజుకు పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో విజయనగరం, విశాఖ ప్రాంతాలకు ఇసుకను తరలిస్తున్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.



పట్టపగలే ట్రాలీ బళ్లతో, ట్రాక్టర్లతో ఇసుకను తరలిస్తున్న దృశ్యం

ప్రభుత్వ నిబంధనలు బేఖాతరు

రక్షిత తాగునీటి పథకాల వద్ద, వంతెన స్తంభాల వద్ద నుంచి సుమారు 200 మీటర్ల వరకు ఇసుక తవ్వకూడదని ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నా అక్రమార్కులు వాటిని ఖాతరు చేయడం లేదు. రోజుకు మూడు వందల ట్రాక్టర్లు ఇసుకను అమాంతంగా ఎత్తుకు పోతున్నారు. ఇతర ప్రాంతాలకు తరలించేందుకు ఒక వేళ పరిస్థితులు అనుకూలించకపోతే ఆ ఇసుకను నెల్లిమర్ల శివారు ప్రాంతాల్లోనే సొంత స్థలాల్లోనూ, కల్లాల్లోనూ, తోటల్లోనూ గుట్టలుగా నిల్వ చేస్తున్నారు. భవనాలు, ఇళ్ల నిర్మాణాల్లో ఇసుకకు మంచి డిమాండ్ ఉండడంతో ఇసుక అక్రమార్కుల పంట పండుతోంది.

దాడులు చేస్తున్నా..

మైనింగ్ అధికారులు ఎప్పటికప్పుడు దాడులు చేసి.. జరిమానాలు విధిస్తున్నా ఆ సొమ్ము కట్టి మరుక్షణం నుంచే తిరిగి ఇసుక అక్రమ రవాణాకు ఎగబడుతున్నారంటే వీరి వ్యాపారం ఏ స్థాయిలో ఉందో మనం అర్థం చేసుకోవచ్చు. ఒక్కో లోడుకు యజమానులకు రూ.వెయ్యి నుంచి రూ.1,300 వరకు ఆదాయం వస్తుండడం, కనీసం ఇసుక ఎత్తివేతకు ప్రభుత్వానికి చిల్లి గవ్వ కూడా చెల్లించనవసరం లేకపోవడం అక్రమార్కులకు ఈ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతున్నది.

జరిమానానూ లెక్క చేయడం లేదు

రెవెన్యూ శాఖకు చెందిన అధికారులకు అక్రమార్కులు ఎప్పటికప్పుడు చేతులు తడుపుతున్నారని విమర్శలు బాహాటంగా వినిపిస్తున్నాయి. నెల్లిమర్ల నడిరోడ్డుపై పట్టపగలే ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఒక వేళ జరిమానా వేసినా జరిమానా కంటే రోజు వారీ ఆదాయం ఎక్కువగా ఉండడంతో అక్రమార్కులు లెక్క చేయడం లేదు.

కదలికలు ముందే తెలుసుకుని..

మైనింగ్ అధికారులు ఎప్పటికప్పుడు దాడులు చేస్తున్నప్పటికీ వారి కదలికలను ముందే తెలుసుకుని వారికి దొరక్కుండా వాహనాలతో రోడ్డు పక్క తోటల్లోనికి వెళ్లి దాక్కుండిపోతున్నారు. తీరా వారు తిరిగి వెళ్లి పోయారన్న సమాచారం తెలుసుకుని రోడ్డు పైకి వస్తున్నారు. దోపిడీ దారులపై కఠిన శిక్షలు ఉంటే తప్ప వీరి ఆగడాలను అరికట్టడం కష్టమేనని పలువురు అభిప్రాయ పడుతున్నారు.



నెల్లిమర్లలోని చంపావతి నది వద్ద తరలింపునకు సిద్ధంగా ఉన్న ఇసుక ట్రాక్టర్లు(ఫైల్)

తాగునీటి పథకాలకు గండం

ఇసుక అక్రమార్కులు తమ స్వలాభం కోసం చేస్తున్న ఇసుక వ్యాపారం.. చంపావతిపై ఆధారపడిన తాగునీటి పథకాలకు గండంగా మారుతున్నది. చంపావతి నదిలో భూగర్భంలో ఫిల్టర్లు అమర్చిన చోట, వంతెన స్తంభాల వద్ద, రక్షిత మంచినీటి పథకాల బావుల వద్ద కూడా అక్రమార్కులు ఇసుకను ఎత్తివేస్తుండడంతో రక్షిత మంచి నీటి పథకాలు కొద్ది కాలంలోనే ఎండిపోయే పరిస్థితి ఉంది. ఇసుక తవ్వకాల వల్ల భూగర్భ జలాలు తగ్గిపోయి తాగునీటి పథకాలు ఇంకిపోయే పరిస్థితి వస్తున్నదని గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు పదే పదే చెబుతున్నా అక్రమార్కుల్లో గానీ, అధికారుల్లోగానీ మార్పు రాకపోవడం దురదష్టకరం. చంపావతి నదిపై ఆధారపడి నెల్లిమర్ల, జరజాపుపేట, పూతికపేట, మొయిదలతో పాటు మండలంలోని 40 గ్రామాలకు తాగు నీటిని సరఫరా చేసే రామతీర్థం మెగా రక్షిత మంచినీటి పథకం ఉన్నాయి. ఇసుక నిల్వల శాతం తగ్గిపోతే ఈ గ్రామాల వారికి తాగునీరు అందించడం భవిష్యత్తులో కష్టమే.

చర్యలు తీసుకుంటాం

చంపావతి నదిలో ఇసుక అక్రమ రవాణాపై గతంలో అనేకసార్లు దాడులు నిర్వహించాం. నదిలో ఇసుక తరలించడం చట్టరీత్యా నేరం. ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

\- ధర్మరాజు, తహసీల్దార్, నెల్లిమర్ల

మురుగు నీరు.. కేరాఫ్ కోనేరు

- సెప్టిక్ ట్యాంకుల నీరంతా చెరువులోకే
- కలుషితమవుతున్న శివాలయం కోనేరు
- చర్యల కోసం భక్తుల డిమాండ్

చీపురుపల్లి: పట్టణంలోని పరిశుభ్రంగా ఉండాల్సిన చెరువులు కలుషితమవుతున్నాయి. ఆలయాలకు వచ్చే భక్తులు ఎంతో పవిత్రంగా భావించే కోనేర్లకు కూడా ఈ విషయంలో మినహాయింపు లభించడం లేదు. తాజాగా పట్టణంలోని కొత్తగ్రహారం శివాలయం వద్ద ఉన్న కోనేరు మురుగు నీటికి నిల్వ కేంద్రంగా మారింది. కోనేటి గట్టుపై నివాసాలు ఏర్పాటు చేసుకున్న పలువురు తమ ఇళ్లల్లోని వాడుక నీటితో పాటు చివరికి మరుగుదొడ్ల నుంచి బయటికి వచ్చే మురుగు నీటిని కూడా కోనేటిలోకి విచ్చల విడిగా విడిచి పెడుతున్నారు. దీని కారణంగా కోనేటిలోని నీరు రంగు మారి పూర్తిగా కలుషితమయ్యింది. ఈ కోనేటికి ఉత్తర వైపున గట్టుపై కొన్ని దశాబ్దాల చరిత్ర కలిగి ఉన్న శివాలయం ఉంది. గతంలో ఆదరణకు నోచుకోకుండా పడి ఉండే ఈ ఆలయాన్ని సుమారు పదేళ్ల కిందట పునర్నిర్మించారు. చుట్టూ ప్రహరీ ఏర్పాటు చేశారు. వర్షపు నీరు గానీ, మెయిన్ రోడ్డు నుంచి వచ్చే మురుగు నీరు గానీ ఈ కోనేరులో కలవకుండా కట్టడి చేశారు. అప్పటి నుంచి ఈ ఆలయం వద్దనున్న కోనేరు కూడా ఎంతో పరిశుభ్రంగా తయారయ్యింది. తదనంతరం, కార్తీక మాసంలో ఈ ఆలయానికి వచ్చిన భక్తులు ఇక్కడే స్నానాదులు పూర్తి చేసి, శివుణ్ణి దర్శించుకునేవారు. కోనేరులో అరటి దవ్వలతో చేసిన తెప్పలు విడిచిపెట్టేవారు. అయితే, ఈ క్రమంలో ఈ కోనేరు తూర్పు, దక్షిణ గట్లపై కొంత మంది ప్రభుత్వం నుంచి పట్టాలు పొంది నివాసాలు ఏర్పాటు చేసుకున్న తర్వాత కోనేరు కాలుష్యానికి కేంద్రంగా మారింది. గట్టుకు రెండు వైపులా నివాసాలు ఏర్పాటు చేసుకున్న కొంత మంది తమ ఇళ్లల్లోని మురుగు నీటితో సహా సెప్టిక్ ట్యాంకుల్లోని మురుగు నీటిని కూడా ఈ కోనేటిలోకి విడిచి పెట్టడంతో కోనేరు కలుషితమైపోయింది. ఆలయ కమిటీ ఎన్నిసార్లు విన్నవించుకున్నా.. నివాసితులు మాత్రం పట్టించుకోవడం లేదు. ఈ విషయంలో పంచాయతీ అధికారులు చర్యలు తీసుకుని, కోనేరులోని నీటిని కలుషితం కాకుండా చూడాలని భక్తులు, ఆలయ కమిటీ ప్రతినిధులు కోరుతున్నారు.



కోనేటిలోకి సెప్టిక్ ట్యాంకు పైపులైన్లు ఏర్పాటు చేసిన దృశ్యం



వ్యర్థాలతో నిండిన శివాలయం కోనేరు

ఫిర్యాదు అందలేదు

కోనేరు కలుషితం అవుతున్న విషయంలో నేటి వరకూ సంబంధిత ఆలయ కమిటీ గానీ అర్చకులు గానీ పంచాయతీకి ఎటువంటి ఫిర్యాదు ఇవ్వలేదు. ఫిర్యాదు వస్తే తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటాం. అక్కడి నివాసితులతో మాట్లాడి, గృహాల నుంచి వచ్చే మురుగు కోనేరులో కలవకుండా వేరే ప్రాంతానికి మళ్లించేందుకు తగిన ఏర్పాట్లు కూడా చేస్తాం.

\- జి.వేణుగోపాల్, శానిటరీ అధికారి, చీపురుపల్లి పంచాయతీ

లోకేష్‌ను కలిసిన రామ్‌మల్లిక్‌నాయుడు

చీపురుపల్లి: టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా లోకేష్‌ను ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్‌మల్లిక్‌నాయుడు మంగళగిరిలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. చీపురుపల్లిలో కూటమి అభ్యర్థి కళా వెంకటరావు గెలుపుపై లోకేష్ అభినందించారని ఆయన చెప్పారు.



లోకేష్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న రామ్‌మల్లిక్‌నాయుడు

ఎన్టీఆర్‌కు నివాళి

చీపురుపల్లి: చీపురుపల్లి ఎమ్మెల్యే కళా వెంకటరావు, మాజీ ఎమ్మెల్యే గద్దే బాబూరావు మంగళగిరిలోని ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించిన సందర్భంగా వారు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధినేత చంద్రబాబును సోమవారం కలిసారు. అనంతరం అక్కడ ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు.



ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న కళా, బాబూరావు

ఉపాధి పనులు లేకుండా చేస్తే ఎలా?

- దిబ్బగుడ్డివలస కార్మికుల ఆందోళన

బొబ్బిలి: దిబ్బగుడ్డివలస గ్రామంలో ఉపాధి హామీ కార్మికులకు మూడు వారాలుగా పనులు కల్పించకపోవడంతో వారంతా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉపాధి హామీ పీఓను కలిసి తమ గోడు వినిపించారు. ఉపాధి వేతనదారుల తరఫున ఎంపీటీసీ వెన్నెల నాగరాజు మాట్లాడుతూ వేసవిలో వేతనదారులకు మూడు వారాల పాటు పనులు కల్పించకపోవడం అన్యాయమని అన్నారు. వేతనదారులు పస్తులతో పడి ఉండాల్సిందేనా అని ఆయన అధికారులను ప్రశ్నించారు. దీనిపై ఏపీఓ సీతారామరాజు బదులిస్తూ వెంగళరాయసాగర్ నుంచి నీటిని విడుదల చేసినందున పనులకు ఆటంకం ఏర్పడిందని, వేతనదారులందరికీ మళ్లీ ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు.



అధికారిని ప్రశ్నిస్తున్న టీడీపీ ఎంపీటీసీ నాగరాజు

గీత కార్మిక కుటుంబాన్ని ఆదుకోండి

శృంగవరపుకోట: గతనెల 26న తాటిచెట్టు పైనుంచి జారిపడిన ఒసుమ సంతోష్ కుటుంబానికి ప్రభుత్వం రూ.10 లక్షలు పరిహారం ఇచ్చి ఆదుకోవాలని జిల్లా గీత కార్మిక సంఘ గౌరవ అధ్యక్షుడు, అధ్యక్షుడు కొల్లి అప్పారావు, పురం అప్పారావు కోరారు. ఈ మేరకు సోమవారం గోపాలపల్లి సచివాలయ సిబ్బందికి వినతిపత్రం అందించారు.



వినతిపత్రం ఇస్తున్న గీత కార్మిక సంఘ నేతలు

హిందూ ధర్మ పరిరక్షణకు కృషి

జామి: హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేద్దామని సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా ధర్మ ప్రచారక్ భవానీ ప్రసాద్ అన్నారు. సోమవారం మండల కేంద్ర మైన జామి కొత్తలి వీధి రామమందిరంలో సమావేశం నిర్వహించారు. అనంతరం 16వ విడత ప్రచారానికి సంబంధించిన కర పత్రాలు విడుదల చేశారు. ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా పరదేశమ్మతల్లి తొలేళ్ల ఉత్సవం

వేపాడ: వేపాడ శివారు బక్కునాయుడు పేట గ్రామదేవత శ్రీపరదేశమ్మతల్లి పండగను పురస్కరించుకొని సోమవారం తొలేళ్ల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. మధ్యాహ్నం ఎడ్ల పరుగు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ వేచలపు వెంకటరామునాయుడు తదితరులు పాల్గొన్నారు.



ఎడ్ల పందాలు నిర్వహిస్తున్న దృశ్యం

విత్తనాలు సిద్ధం చేయండి

- కలెక్టర్‌కు విన్నవించిన రైతు సంఘ నాయకులు

గంట్యాడ: ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులకు కావల్సిన విత్తనాలను సిద్ధం చేయాలని ఏపీ రైతు సంఘం నాయకులు బుద్దరాజు రాంబాబు, ఆదినారాయణ సోమవారం కలెక్టర్ నాగలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. గత ఖరీఫ్ సీజన్‌లో వరి కోతలు అనంతరం తుఫాన్ కారణంగా రైతులు కట్టుకున్న సొంత విత్తనాలు దెబ్బతిన్నాయని, అందుకు విత్తనాలు పూర్తి స్థాయిలో అందజేయడానికి సిద్ధం చేయాలని కోరారు. విత్తనాలు, ఎరువులు, పురుగు ముందులు కల్తీ లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. నీటి వనరులకు సంబంధించి చెరువులు, కాలువలు, తూముల ద్వారా సరఫరా అయ్యే నీటి వనరులకు ఇబ్బంది లేకుండా చూసి పూడిక తీయాలని కోరారు. ఇటీవల ఈదురు గాలులకు దెబ్బతిన్న అరటి తదితర పంటలను గుర్తించి పరిహారం అందజేయాలని కోరారు. ఇటీవల పిడుగు పాటుకు మృతిచెందిన పశువులు, గొర్రెలు, మేకలు తదితర వాటికి పరిహారం అందజేయాలని కోరారు. జిల్లాలో ఎక్కువగా వినియోగిస్తున్న 1121 వరి రకం.. చీడపీడలకు, తుఫాన్లు, అకాల వర్షాలకు తడిచి వెంటనే మొలకలు రావడం వల్ల నష్టం వస్తుందని, ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని వాతావరణానికి అనుకూలమైన విత్తనాలు అందజేయాలని కోరారు.



వినతిపత్రంతో రైతు సంఘ నాయకులు

ఎస్ఈబీ సీఐ, హెచ్‌సీలకు ప్రశంసా పత్రాలు

నెల్లిమర్ల: ఇటీవల ఎన్నికల విధుల్లో ఉత్తమ సేవలు అందించినందుకు గాను నెల్లిమర్ల స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంటు బ్యూరో స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పీటీవీ కుమార్‌కు, హెడ్‌కానిస్టేబుల్ వై.భాస్కరరావుకు జిల్లా అదనపు ఎస్పీ ఆస్మాపర్వీన్ ప్రశంసా పత్రాలను అందజేసి సత్కరించారు. అంకిత భావంతో విధులు నిర్వర్తించారని ఆమె కితాబిచ్చారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో వీరికి ఆమె ప్రశంసా పత్రాలను అందజేసి, భవిష్యత్తులో ఈ తరహాలోనే సేవలు అందించాలని సూచించారు. వీరిద్దరిని నెల్లిమర్ల ఎస్ఈబీ పోలీస్‌స్టేషన్ సిబ్బంది అభినందించారు.



ఏఎస్పీ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న సీఐ కుమార్, హెచ్‌సీ భాస్కరరావు

నాగార్జున సేవలు ప్రశంసనీయం



నాగార్జునను సన్మానిస్తున్న టీడీపీ నాయకులు

చీపురుపల్లి: విజయనగరంలో జిల్లాలో టీడీపీకి నూటికి నూరు శాతం విజయాన్ని చేకూర్చడంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున అందించిన సేవలు ప్రశంసనీయమైనవని పలువురు కొనియాడారు. సోమవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నాగార్జునను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు రౌతు కామునాయుడు మాట్లాడుతూ జిల్లాలో తొమ్మిది అసెంబ్లీ, ఒక లోక్‌సభ స్థానాన్ని గెలిపించడంలో నాగార్జున ప్రముఖ పాత్ర పోషించారన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రచారంలో పాల్గొని కూటమి అభ్యర్థుల్ని గెలిపించడానికి ఆయన చేసిన కృషి సాటి లేనిదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మీసాల కాశీ, సప్ప సూరప్పడు, కోరాడ కోటేశ్వరరావు, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

సెంచూరియన్‌ను సందర్శించిన రిటైర్డు ఉన్నతాధికారులు

నెల్లిమర్ల: సెంచూరియన్ విశ్వవిద్యాలయాన్ని విశాఖపట్నానికి చెందిన ప్రావిడెంట్ ఫండ్ మాజీ కమిషనర్ ఎస్‌వీఎస్ రామచంద్రరాజు, బీహెచ్‌పీవీ మాజీ జనరల్ మేనేజర్ డీఎస్ వర్మ సోమవారం సందర్శించారు. ఈసందర్భంగా సెంచూరియన్‌లోగల అత్యాధునిక ల్యాబ్‌లు, పరికరాలను పరిశీలించారు. చాన్సలర్ జీఎస్ఎన్ రాజు వారికి సెంచూరియన్ విశ్వవిద్యాలయం ప్రత్యేకతలను వివరించారు. ఇక్కడ తక్కువ ఎత్తులో ఎగిరే జైరోప్లేన్ విమానం తయారుచేస్తున్నట్టు తెలిపారు. అలాగే 1000 ఎలక్ట్రిక్ బ్యాటరీ వాహనాలను తయారుచేశామని చెప్పారు. అనంతరం కంప్యూటర్ న్యూమరికల్ యూనిట్‌లో చంద్రయాన్-2 విడి పరికరాల తయారీ, 3డీ ప్రింటర్ టెక్నాలజీ, సిమ్యులేటర్, ఫోరెన్సిక్ ల్యాబ్, ఆప్టోమెట్రీ ల్యాబ్, ఆగ్యుమెంటెడ్ రియాల్టీ, వర్చువల్ రియాల్టీ ల్యాబ్, టిష్యూ కల్చర్ ల్యాబ్, కుట్టు యంత్రాల యూనిట్, క్రీడా మైదానం తదితర వాటిని తిలకించారు. ఇక్కడ సౌకర్యాలు అద్భుతంగా ఉన్నాయని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి, ఐక్యూ ఏసీ డీన్ పీఎస్‌వీ రమణారావు, డీన్ ఎంఎల్ఎన్ ఆచార్యులు, డా.దీపక్, డా.సూర్యతేజ, డా.శ్రావణి పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

గజపతినగరం: ప్రభుత్వ మద్యం షాపుల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించే విధంగా కొత్తగా కొలువు తీరనున్న ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత మద్యం షాపులను ఎత్తివేసి, పాత విధానంలో కొనసాగిస్తారని ప్రచారాలు జరుగుతున్నాయని, అదే విధానం కొనసాగించినట్లయితే ఐదేళ్లుగా విధులు నిర్వహిస్తున్న తమకు కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్‌ల్లో కొలువులు ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. డిగ్రీలు చదువుకున్న తాము ఐదేళ్ల కాలంలో సూపర్‌వైజర్లు, సేల్స్ మేన్‌లుగా సేవలు అందించామని, తమను ఆదుకోవాలని ఉద్యోగులు సిరిపురం అప్పారావు, చిరంజీవి, దనాన అప్పలనాయుడు, మురళి తదితరులు కోరుతున్నారు.

నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టండి



ఎంపీ అభ్యర్థి భరత్‌తో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్

శృంగవరపుకోట రూరల్: శృంగవరపుకోట నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీ భరత్‌న కోరినట్లు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం ఎంపీని విశాఖపట్నంలో కలిసి నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించామని, దీనికి ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు.

జనసేన ఎమ్మెల్యేలను కలిసిన నేతలు

శృంగవరపుకోట: స్థానిక జనసేన నాయకులు ఈ ఎన్నికల్లో గెలిచిన పార్టీ ఎమ్మెల్యేలు లోకం మాధవి, వంశీకృష్ణ యాదవ్, పంచకర్ల రమేష్‌బాబులను సోమవారం కలిశారు. స్థానిక నాయకుడు ఒబ్బిన సన్యాసినాయుడు ఆధ్వర్యంలో వారికి శుభాకాంక్షలు తెలిపారు.

ఆ విద్యా సంస్థలను కట్టడి చేయండి

బొబ్బిలి: విద్యాసంస్థలు వ్యాపారాత్మకంగా వ్యవహరించకుండా కట్టడి చేయాలని, నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రదేశ్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి మువ్వల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జీఓ నెంబరు 1 ప్రకారం ప్రభుత్వం నిర్దేశించిన ఫీజులను వసూలు చేయాలని, 25 శాతం పేద విద్యార్థులకు ఉచిత విద్య, అర్హత కలిగిన ఉపాధ్యాయులతో విద్యాబోధన, ఆటస్థలం, విశాలమైన తరగతి గదులు, మరుగుదొడ్లు ఉండేలా చూడాలన్నారు. పుస్తకాలు, యూనిఫామ్ సరసమైన ధరలకు ఇవ్వడం, విద్యాకమిటీల ఏర్పాటు తదితర నిబంధనలన్నిటినీ తప్పకుండా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.